# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 364 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 22-2-2025 | వెల : .రూ. 5.00




# మాజీ సీఎం పై హైకోర్టులో పిటిషన్

- అసెంబ్లీకి రావట్లేదు అనర్హుడీ గా తేల్చాలి..

**హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాజీ సీఎం కేసీఆర్ పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలయింది. గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే చర్యలు తీసుకోవాలని పిటిషనర్ కోరారు. ఫార్మర్స్ ఫెడరేషన్ కు చెందిన విజయ్

-మిగతా 2 లో




## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

- గాంధీభవన్ దాకా వచ్చిన వారు మీ ఇంటికీ వస్తారు
- ఆరు గ్యారెంటీలపై ఇంకా నిలదీస్తారు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,**
అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజలు నిలదీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇప్పటికీ చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రైతుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయని హరీశ్‌రావు

-మిగతా 2 లో



## బీజేపీ వైఫల్యం చెందిన ప్రభుత్వం..

కేంద్రంపై రాహుల్‌గాంధీ ఫైర్

**న్యూఢిల్లీ,**
లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ సర్కారుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న సర్కారు వైఫల్యం చెందిన సర్కారు అని మండిపడ్డారు.

-మిగతా 2 లో

# ఎవరి పాలన ఏందో తేలుద్దాం

## కేసీఆర్, మోడీ, నా పాలనపై చర్చచేద్దాం

- కేసీఆర్, కీషన్ రెడ్డిలకు సీఎం రేవంత్ బహిరంగ సవాల్
- పాలమూరు ప్రాజెక్టులను ఎండబెట్టిన ఘనత కేసీఆర్‌దే
- ఉమ్మడి జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తా
- మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు ఖరారు
- నారాయణపేట జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన






**నారాయణపేట, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పదేళ్ల బీఆర్ఎస్ పాలన ..11 ఏళ్లు మోదీ పాలన.. ఏడాది కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సిఎం రేంవత్ అన్నారు. కేసీఆర్, కిషన్ రెడ్డి చర్చకు రావాలని అన్నారు.చర్చలో తాను ఓడితే ముక్కు నేలకు రాస్తానని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మాజీ

-మిగతా 2 లో

# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి బి టీమ్‌లా కాంగ్రెస్



## రాహుల్‌కు గట్టిగా కౌంటర్ ఇచ్చిన మాయావతి

**న్యూఢిల్లీ,**
కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీకి బీఎస్పీ నేత మాయావతి గట్టి కౌంటర్ ఇచ్చింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ వ్యవహరించిందని, దాని వల్లే ఢిల్లీలో బీజేపీ గెలిచినట్లు మాయావతి పేర్కొన్నారు. అయితే ఎన్నికల సమయంలో.. ఇండియా కూటమికి బీఎస్పీ మద్దతు ఇవ్వలేదని, ఇది నిరుత్సాహానికి గురిచేసినట్లు ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బెహన్‌జీ తమతో కలిసి పనిచేస్తే, బీజేపీ నెగ్గేది

-మిగతా 2 లో





## వాటాకు మించి నీటిని వినియోగించిన ఏపీ

ఇకముందు వాడకుండా నిలువరించండి
కృష్ణా బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం లేఖ

**హైదరాబాద్,**
:ఇప్పటికే వాటాకు మించి నీటిని ఉపయోగించుకున్న ఆంధ్రప్రదేశ్.. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయం నుంచి నీరు తీసుకోకుండా నిలువరించాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డును తెలంగాణ ప్రభుత్వం మరోమారు కోరింది. శుక్రవారం తలపెట్టిన బోర్డు

-మిగతా 2 లో




## రైతులకు అందుబాటులో ఎరువులు

- యూరియా సరఫరాకు కేంద్రానికి తుమ్మల లేఖ
- అధికారులతో పరిస్థితులపై సమీక్ష

**హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రైతులకు ఎరువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ మంత్రివర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఏయే ఎరువుల ఎంతెత అవసరమో స్టాక్ పెట్టుకోవాలన్నారు. అరాష్ట్రంలో ఎరువుల సరఫరా లభ్యతపై రాష్ట్రస్థాయి అధికారులతో సమిక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ సంచాలకులు మాట్లాడుతు, గత 5

-మిగతా 2 లో

# పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న కేసీఆర్





- తన కుటుంబాన్ని బంగారు మయం చేసుకున్నారు
- మార్పు తెస్తానని హామీలిచ్చిన రేవంత్... అమలులో విఫలం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీతే విజయమన్న కీషన్ రెడ్డి

**మెదక్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల విజయం తథ్యమని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి మాత్రమే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను కేసీఆర్ కుటుంబమంతా దోచుకుందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబాన్ని బంగారు కుటుంబంగా చేసుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మార్పు తెస్తామని చెప్పి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చినా,ఆచరణలో అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయి.. ప్రకటనలు ఫస్ట్ పేజీల్లో ఉన్నాయి..

-మిగతా 2 లో

# ఏడాది కాంగ్రెస్ పాలనపై చర్చకు

(మొదటి తరువాయి)

ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలకు ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.ప్రజాపాలన బాగలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 55 వేల ఉద్యగాలు ఇచ్చాం. .21 వేల కోట్ల రైతు రుణాలు మాఫీ చేశామని చెప్పారు. పరిశ్రమలు ,ప్రాజెక్టులు రాకుండా బీఆర్ఎస్,బీజేపీ అడ్డుకుంటుందని మండిపడ్డారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత మక్తల్, నారాయణపేట్ ,కొడంగల్ ప్రాజెక్టులను మొదలు పెట్టానన్నారు. కేసీఆర్ గట్టిగా కొడతానంటున్నావ్.. గట్టిగా కొట్టడానికి అది ఫుల్లా.. ఆఫా.. కొట్టాలనుకుంటే ముందుగా మీ బిడ్డను ,కొడుకును, అల్లుడిని కొట్టు..మమ్మల్ని కొడితే మా కార్యకర్తలు ఊరుకుంటారా? ఇచ్చిన హామీలను ఐదేళ్లలో పూర్తి చేసే బాద్యత నాదే అని రేవంత్ అన్నారు. గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. 'పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు. గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్



నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు. ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి
కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాదని సీఎం అన్నారు. ఇకపోతే ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం ఎన్ని వేల కోట్లయినా ఖర్చుచేస్తానన్నారు. నారాయణపేట జిల్లా అప్పకపల్లిలో మెడికల్ కాలేజీ,హాస్టల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్..70 ఏండ్ల తర్వాత మహబూబ్ నగర్ జిల్లా వ్యక్తికి సీఎం అయ్యే అవకాశం వచ్చింది. జిల్లా అభివృద్ధి కోసం చేయాల్సినవన్నీ చేస్తా. నా జిల్లా అభివృద్ధి కోసం ఎన్నివేల కోట్ల రూపాయలైనా రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తా. జిల్లా ప్రజల రుణం తీర్చుకుంటా. ఇక్కడి మెడికల్ కాలేజీకి చిట్టెం నర్సిరెడ్డి పేరు పెట్టాలని అదేశిస్తున్నా అని రేవంత్ అన్నారు. ఇక్కడి ఎమ్మెల్యే పర్ణికా ఓ డాక్టర్ కావడం ఇక్కడి మెడికోల అదృష్టమన్నారు. మీ అవసరాలు ఎంఎల్‌ఏ కు చెప్పాల్సిన పనిలేదు. ఈ వృత్తి ఓ మానవీయ దృక్పథంతో చేయాల్సిన పని. ఇక్కడి పారా మెడికల్ సిబ్బందికి మిడిల్ ఈస్ట్ లో చాలా డిమాండ్ ఉంది.. ఆ కోవలో కూడా మీ ఉపాధి కోసం ప్రభుత్వం ఆలోచిస్తుంది. జీవితంలో ఇది చాలా కీలక సమయం.. మీరు వినియోగించుకుని చదువులో రాణించాలి. పేదలకు నాణ్యమైన వైద్యంఅందాలి. మారుమూల గ్రామాల పేదలకు వైద్య సేవలందిస్తాం. టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ లేకుండా గొప్ప డాక్టర్లు కాలేరు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని అంబేద్కర్ చెప్పారు. మెడికల్ కాలేజీలకు నిధుల లోటు రానివ్వం అని రేవంత్ అన్నారు.

# పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న కేసీఆర్

(మొదటి తరువాయి)

పనులు మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మంత్రుల్లో సఖ్యత లేదని చెప్పారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు రానుందని జోస్యం చెప్పారు. శుక్రవారం మెదక్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మాత్రమే అన్ని స్థానాలకు పోటీచేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవిష్యత్‌కు ఎమ్మెల్సీ ఎన్నికలు దిశానిర్దేశం చేసేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని ఆరోపించారు. రేవంత్ ఇచ్చిన ఏ ఒక్క హామీని ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని.. మిగిలిన యువతకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి రేవంత్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందని మండిపడ్డారు. ప్రతి దళిత కుటుంబానికి రూ 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచారని మండిపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐదు డీఏలపై రేవంత్ ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. రిటైర్డ్



ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ పోయి రేవంత్ వచ్చిన కూడా ప్రజల బతుకులు మారడం లేదని చెప్పారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజల ఆకాంక్షకు
అనుగుణంగా బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోట అభివృద్ధి వేగంగా జరుగుతోందని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పాలిత రాష్టాల్లో్ర అవినీతికి పెద్దపీట వేశారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఉన్న రాష్టాల్లో్ర మంచి పాలన జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో మంచి పాలన రావాలంటే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత అన్ని వర్గాల సమస్యలపై ఉద్యమిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# రైతులకు అందుబాటులో ఎరువులు

(మొదటి తరువాయి)

సంవత్సరాల్లో అత్యధికంగా 2022-23 యాసంగిలో 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం ఉన్నదని, దానిని ప్రామాణికంగా తీసుకొని, అంతకంటే ఎక్కువగా యూరియా అందుబాటులో ఉంచేటట్టు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 1 నుండి ఇప్పటిదాకా కేంద్రం నుండి 8.54 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరా ప్రణాళికలు ఇవ్వగా, కేవలము 6.73 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా కాబడినదని, ఇదే విషయాన్ని సీజన్ ఆరంభములో కూడా కేంద్రం దృష్టికి తీసుకువెళ్లగా, మన రాష్ట్ర అవసరాలను పరిగణలోకి తీసుకొని ఎప్పటికప్పుడు సరఫరా చేసే బాధ్యత తమదని కేంద్రం నుండి భరోసా వచ్చినప్పటికి కేవలం ఫిబ్రవరి మాసములోనే 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా తక్కువగా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్1 న



ప్రారంభనిల్వలు 3.08 లక్షల మెట్రిక్ టన్నులను జాగ్రత్తగా సరఫరా చేస్తు, రాష్ట్రం మొత్తం మీద రైతుల అవసరాలకు తగ్గట్టు ఇప్పటిదాకా సరఫరా చేయడం జరిగిందని, ఇకముందు కూడా ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న 1.30 లక్షల మెట్రిక్ టన్నులను అవసరాల మేరకు ఆయా జిల్లాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇదే సమయంలో మన రాష్ట్రానికి ఈ నెలలో రావాల్సిన యూరియాను వెంటనే ఇతర కంపెనీల ద్వారా సరఫరా చేయుటకు కేంద్ర రసాయనాలు ఎరువుల శాఖ మంత్రిని లేఖ ద్వారా తిరిగి కోరడం జరిగింది. మన రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను సరఫరా చేయుటకు కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, కావున రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, వారి అవసరం మేరకే కొనుగోలు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి రైతులను కోరడం జరిగింది. సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు శ్రీ గోపి , కమిషనరేట్ అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం పై హైకోర్టులో పిటిషన్

(మొదటి తరువాయి)

పాల్ రెడ్డి ఈ పిటిషన్ దాఖలు చేశారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ప్రజల పక్షాన అసెంబ్లీలో పోరాడాలని, అసెంబ్లీకి రాకపోతే ఎమ్మెల్యే సభ్యత్వంపై వేటు వేయాలని విజయ్ పాల్ రెడ్డి కోరారు. కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించాలని, కేసీఆర్ నియోజకవర్గంలో వేరే వాళ్లను పోటీ చేయించాలని అన్నారు. 2023 డిసెంబర్ 16న ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలు చేపట్టారని, ఆయన ఇప్పటి వరకు అసెంబ్లీకి రాకున్నా స్పీకర్ కానీ, ఆయన కార్యాలయం కానీ ఎలాంటి ప్రొసీడింగ్స్ చేపట్టలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. ప్రజల గొంతుకను అసెంబ్లీలో వినిపించేందుకు ఎమ్మెల్యేల జీతాలు కూడా పెంచారని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ బాధ్యతలను నిర్వహించలేకపోతే ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగించాలని కోర్టును కోరారు.

## రుణమాఫీపై అందమైన కట్టుకథలు

(మొదటి తరువాయి)

తెలిపారు. గాంధీ భవన్ వద్ద ధర్నాకు దిగిన రైతు విషయంలో హరీశ్‌రావు స్పందించారు. అందరికీ రుణమాఫీ చేసినట్లు అందమైన కట్టుకథను ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మిమ్మల్ని నిలదీసేందుకు తుంగతుర్తి నుంచి గాంధీ భవన్ దాకా వచ్చిన రైతు తోట యాదగిరి గారికి ఏం సమాధానం చెబుతారని నిలదీశారు. మీరిచ్చిన ఆరు గ్యారెంటీలు ఎన్నికల గారడీనేనని, 420 హామీల అమలు వట్టి బూటకమేనని తెలంగాణ ప్రజలు తక్కువ సమయంలోనే తెలుసుకున్నరు. మిమ్మల్ని నిలదీసేందుకు ఒక్కొక్కరిగా గాంధీ భవన్‌కు చేరకముందే పాపపరిహారం చేసుకోండి. రైతులు, మహిళలకు, విద్యార్థులకు, వృద్ధులకు, ఉద్యోగులకు.. అన్ని వర్గాలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోండి అని రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు సూచించారు. ఈరోజు గాంధీ భవన్ దాకా వచ్చిన వారు, రేపో మాపో మీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ దాక వస్తరు. ప్యాలెస్ పాలన వదిలి ప్రజా పాలన కొనసాగించు. ఏడు పదుల వయస్సులో రుణమాఫీ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగిండు, అధికారులను వేడుకున్నడు. అయినా వెనకడుగు వేయకుండా గాంధీ భవన్ దాకా వచ్చి పోరాటం చేస్తున్న రైతు యాదగిరి పట్టుదలకు అభినందనలు. ఇదే స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేయాలని, హామీలు అమలు చేసే దాకా కొట్లాడాలని బీఆర్ఎస్ పక్షాన పిలుపునిస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## బీజేపీ వైఫల్యం చెందిన ప్రభుత్వం..

(మొదటి తరువాయి)

బీజేపీ సర్కారును గద్దె దించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలిస్తామని రాహుల్‌గాంధీ చెప్పారు. ప్రజా సంక్షేమమే తమకు ముఖ్యమని, ప్రజల అభివృద్ధికి పాటుపడుతామని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. పైగా ఈ ప్రభుత్వం స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులను ప్రైవేటైజ్ చేసిందని మండిపడ్డారు. కేంద్రం తీరుతో డిగ్రీకి విలువ లేకుండా పోయిందని రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం సాధించి పెట్టలేనప్పుడు ఆ డిగ్రీ ఉండి ఏం లాభమని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. దేశంలో యువతకు ఉద్యోగం రావాలన్న, పేద మధ్యతరగతి ప్రజలు అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. ఇవాళ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో పర్యటించిన ఆయన.. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మాట్లాడారు.

## ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీకి బి టీమ్‌లా కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కాదన్నారు. రాహుల్ చేసిన ఆరోపణలకు ఇవాళ మాయావతి కౌంటర్ ఇచ్చారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఆమె పోస్టు చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి బీ టీమ్‌లా కాంగ్రెస్ పనిచేసిందన్న విషయం అందరికీ తెలుసు అని, దాని వల్లే బీజేపీ అధికారంలోకి వచ్చినట్లు ఆమె ఆ పోస్టులో పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ దారుణమైన పరిస్థితిలో ఉందని, కనీసం ఆ పార్టీ అభ్యర్థులకు చాలా చోట్ల డిపాజిట్ కూడా దక్కలేదని ఆమె తెలిపారు. ఇతరుల పట్ల వేలు పెట్టి చూపే ముందు, తన స్వంత వ్యవహారాల గురించి సమీక్ష చేసుకోవాలని కాంగ్రెస్ నేతకు మాయావతి సూచన చేశారు.ఢిల్లీలో ఏర్పడిన బీజేపీ సర్కారుకు ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడం పెను సవాల్‌గా మారనున్నట్లు మాయావతి ఆరోపించారు.

## వాటాకు మించి నీటిని వినియోగించిన ఏపీ

(మొదటి తరువాయి)

ప్రత్యేక సమావేశం వాయిదా పడిన తరుణంలో తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, నాగార్జున సాగర్ చీఫ్ ఇంజినీర్ అజయ్ కుమార్.. జలసౌధలో కేఆర్ఎంబీ ఛైర్మన్ అతుల్ జైన్‌ను కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున రాహుల్ బొజ్జా.. బోర్డుకు లిఖితపూర్వకంగా లేఖ అందించారు. ఏపీ ఇప్పటికే వాటాకు మించి నీటిని వాడుకొందన్న తెలంగాణ అధికారులు.. ఇక నుంచి ఉమ్మడి జలాశయాల నుంచి ఏపీ నీటిని తీసుకోరాదని తెలిపారు. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా నిలువరించాలని డిమాండ్ చేశారు. మే నెల వరకు తెలంగాణకు 107 టీఎంసీల నీరు ఇవ్వాలని బోర్డుకు ఇండెంట్ ఇచ్చారు. ఇవాళ జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరినందున, ఆ రోజు సమావేశంలో చర్చించే వరకు శ్రీశైలం, సాగర్ నుంచి ఏపీ నీటిని తీసుకోకుండా చూడాలని తెలంగాణ అధికారులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి పదేపదే విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ బోర్డు తగిన విధంగా స్పందించడం లేదని తెలంగాణ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. కేంద్ర మంత్రి నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ అమలు చేయడం లేదని వ్యాఖ్యానించినట్లు సమాచారం.

## తెలుగు పంచాంగం 22/2/2025,శనివారం



సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:42 ?
సూర్యాస్తమయం: సాయంత్రం 6:16
తిథి:
కృష్ణ పక్ష నవమి
ప్రారంభం: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 11:58
ముగింపు: ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 1:19
కృష్ణ పక్ష దశమి ?
ప్రారంభం: ఫిబ్రవరి 22 మధ్యాహ్నం 1:19
ముగింపు: ఫిబ్రవరి 23 మధ్యాహ్నం 1:56
నక్షత్రం:
జ్యేష్ఠ
ప్రారంభం: ఫిబ్రవరి 21 మధ్యాహ్నం 3:53
ముగింపు: ఫిబ్రవరి 22 సాయంత్రం 5:40
మూల
ప్రారంభం: ఫిబ్రవరి 22 సాయంత్రం 5:40
ముగింపు: ఫిబ్రవరి 23 సాయంత్రం 6:42
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 8:13 నుండి 9:56 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:06 నుండి 12:52 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:36 నుండి 11:02 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:56 నుండి 3:23 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:15 నుండి 9:01 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 2:01 నుండి 3:41 వరకు
పండితుల సూచన:
శనివారం రోజున శని దేవుని పూజ చేయడం శ్రేయస్కరం. శని దోష నివారణకు శని మంత్ర జపం, నల్ల వస్త్రాల దానం చేయడం మంచిది.

## బీఆర్ఎస్ బిజెపి తొత్తు- సిపిఐ



**వనపర్తి,ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ బిజెపి తొత్తుగా వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ లు విమర్శించారు. వనపర్తి లో సిపిఐ జిల్లా నేత కళావతమ్మ నివాస గృహంలో విలేకరుల తో మాట్లాడుతూ ఇటీవల కమ్యూనిస్టులు కాంగ్రెస్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని కెసిఆర్ వ్యాఖ్యానించటం దుర్మార్గమన్నారు.ఆ వ్యాఖ్యలను ఖండించారు. కమ్యూనిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు ప్రజల కోసం పోరాడుతారని గతంలో చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మాట మార్చి కాంగ్రెస్కు తొత్తుగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించటం, కెసిఆర్ అహంకారం, అవకాశవాదానికి నిదర్శనం అన్నారు. గతంలో పార్లమెంటులో బిజెపి ప్రవేశపెట్టిన పలు బిల్లులకు కెసిఆర్ మద్దతు ఇచ్చారన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పరోక్షంగా బిజెపికి మద్దతు ఇచ్చారన్నారు. అందుకే 17 స్థానాల్లో పోటీ చేసిన ఒక్క ఎంపీ సీటు కూడా గెలవలేదన్నారు. ఇప్పుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయటం లేదని ఇదంతా బిజెపికి లాభం చేకూర్చేందుకేనని ఆరోపించారు. లిక్కర్ స్కామ్ లో కుమార్తె కవితను రక్షించుకునేందుకే నన్నారు. ప్రతిపక్ష నేతగా ఉండి 14 నెలలుగా అసెంబ్లీకి రావటం లేదన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడటం లేదన్నారు. దేశంలో బిజెపి ప్రజా వ్యతిరేక పాలన పై, కేంద్రం ప్రవేశపెట్టిన ప్రజావ్యతిరేక బడ్జెట్ పై పళ్లెత్తు మాట కూడా మాట్లాడలేదని, ఇది దేనికి సంకేతం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అడ్రస్ లేకుండా%ఱ% గల్లంతు కావటం తథ్యమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## పేదింటి వివాహానికి కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ భరోసా



**కడ్తాల్, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల గ్రామపంచాయతీ పరిధిలోని కానుబాయ్ తండాకు చెందిన నేనావత రాజు అనిత దంపతుల కుమార్తె ఝాన్సీ వివాహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ఈ ఆర్థిక సాయం జరిగింది.
ఈ సందర్భంగా దశరథ్ నాయక్ మాట్లాడుతూ, "పేదింటి ఆడపడుచు వివాహానికి బీఆర్ఎస్ నాయకులు ఎల్లవేళలా ముందుంటారు" అని చెప్పారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, హరిచంద్ నాయక్, డైరెక్టర్ సేవ్య, మాజీ ఉప సర్పంచ్ శారద, పాండు, కృష్ణ, శంకర్, అంజి, సక్రు, భాస్కర్, శ్రీను, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవము..అక్షరమాలు అందజేత



**మహబూబ్ నగర్,ఫిబ్రవరి 21 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవమును పురస్కరించుకుని పాలమూరు వాసి సేవభూషణ్ అవార్డు గ్రహీత డా.నిచ్చనమెట్ల రాజేంద్రప్రసాద్ అంగన్వాడీ కేంద్రాలకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అక్షరమాల పఠ0 మరియు టేబుల్స్ పఠాలను ఉచితంగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... ఎంత ఎత్తుకు ఎదిగిన మనం ఒదిగి వుండాలని, అదేవిదంగా కన్న తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను, ఆపదలో సహాయం చేసినవారిని ఎప్పటికి మరువరాదు. అదేవిదంగా మనము ఎన్ని భాషలు నేర్చుకున్న కాని మాతృభాషను మరియు సంస్కృతి సంప్రదాయలను మరువరాదు. ఈ కార్యక్రమంలో సూపర్వైసర్ నాగమణి తో పాటు
అంగన్వాడీ కేంద్రం 1 టీచర్ పద్మ, ఆయ సువర్ణ తో పాటు కేంద్రములోని పిల్లలు పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం

-మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి మాట్లాడిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
-పాలమూరు ప్రజలపై ముఖ్యమంత్రి కక్షగట్టారు... ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
-ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి షాద్ నగర్ కు రెండుసార్లు వచ్చారు కానీ లక్ష్మీదేవి పల్లి ఊసే లేదు
-శంకుస్థాపన జరిగి ఆరు నెలలు అవుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ వద్ద ఒక రాయి పడ్డ పాపాన పోలేదు
-రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థకు దిక్కేలేదు
-14 నెలలు గడుస్తున్నా రైతు భరోసాకే దిక్కులేదు... నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తాడు?
-సర్పంచులు మరియు కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించలేని ప్రభుత్వం ఇండ్లు ఎలా పూర్తిచేసి ఇస్తుందో?
-ఏ నియోజకవర్గంలో చర్చ కైనా మేము రెడీ
-అస్తవ్యస్తమవుతున్న తెలంగాణను ప్రజలు మేల్కొని కాపాడాలి




**హైదరాబాద్,ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఏ నియోజకవర్గానికి అయినా సరే రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కసారి వస్తే ఎన్నో వరాల జల్లులు కురిపిస్తాడని ప్రజలందరూ ఆశిస్తారు కానీ మా పాలమూరు జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు కక్షపెంచుకున్నాడో ఏమో తెలియదు గానీ షాద్ నగర్ నియోజక వర్గానికి రెండు సార్లు వచ్చిన ముఖ్యమంత్రి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు ఊసే ఎత్త లేదని, ఆయన స్వయంగా శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూలుకు ఇప్పటివరకు మోక్షం లేదని, ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి ఒక్క రాయి పడ్డ పాపాన పోలేదని అసలు ముఖ్యమంత్రి ఏం ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడో, స్వయాన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూలుకు పనులు ఇంకా ప్రారంభమే కాలేదంటే ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో ప్రజలే గమనించాలని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లతో పాటు పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి 10 శాతం పనులు పూర్తయిన పాలమూరు ప్రజలు సంతోషించే వారిని, ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను ఇస్తానంటున్న ముఖ్యమంత్రి ఇప్పటికే లక్షన్నర కోట్ల అప్పు చేశామని మీరే అంటున్నారని, సర్పంచులకు కాంట్రాక్టర్లకు ఇదివరకు చేసిన పనులకు బిల్లులు చెల్లించే ఆర్థిక స్తోమత రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదని, 100 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు ఎలా ఇస్తాడని, 14 నెలలు గడుస్తున్న ఇప్పటికీ రైతు భరోసా డబ్బులు రైతుల అకౌంట్లో జమ కాలేదని, రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థకు అసలు దిక్కేలేదని ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. అస్తవ్యస్తమవుతున్న తెలంగాణలో అందరూ ప్రజలు మేల్కొని పునర్ ఆలోచించి తెలంగాణను కాపాడుకోవాలని ఆయన తెలంగాణ ప్రజలను కోరారు.

## ఉత్తమ సేవలందించిన నర్సింగ్ ఆఫీసర్లకు పురస్కారం అందజేత



**ఆమనగల్లు, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
విధుల పట్ల అంకితభావం, సేవానిరతితో పనిచేస్తున్న ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నర్సింగ్ ఆఫీసర్లు ఎం.ఎస్. సుచేత మరియు మేరీరత్న జ్యోతికి ప్రత్యేక పురస్కారం మరియు ప్రశంసా పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల ప్రకారం, జిల్లా కో-ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా అధికారి డాక్టర్ చంద్రశేఖర్ ఈ రోజు కొండాపూర్ లోని ఏరియా ఆసుపత్రి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందించిన నర్సింగ్ ఆఫీసర్లకు పునస్కారం అందజేసి, వారిని అభినందించారు.

# ఈ ఏడాది ఆంధ్ర ప్రభుత్వము 660 టీఎంసీల నీటిని హక్కుకు భిన్నంగా వాడుకున్నది.

-పాలమూరు రంగారెడ్డి ని ఎందుకు పక్కన పెట్టారు
-వనపర్తి మీడియా సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి, ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి లో శుక్రవారం నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ,ఈ ఏడాది ఆంధ్ర ప్రభుత్వం 660 టీఎంసీల నీటిని హక్కుకు భిన్నంగా అదనంగా వాడుకున్నదని వాడుకున్నదే కాకుండా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎటకారంగా ఏటిపాలు అయ్యే నీళ్లు వాడుకున్నానని చంద్రబాబు నాయుడు చెబుతుంటే, చేతగాని రేవంత్ ప్రభుత్వం చేతులు కట్టుకొని కూర్చున్నదని,కనీసం నాగార్జునసాగర్ నుంచి అదనంగా నీళ్లు వాడుకుంటున్న అడగడానికి రేవంత్ ప్రభుత్వానికి చేత కావట్లేదని,చేసేది చేయమంటే గత ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప మరిఏ పని చేతకాదని ఆయన ఎద్దేవచేశారు. పాలమూరు,రంగారెడ్డిని ఎందుకు పక్కన పెట్టారు అని అయన అన్నారు.పాలమూరు రంగారెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పక్కన పెట్టిందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణకు నదీ జలాలలో సాగునీటి వాటాపైకూడా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.34 వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను నిర్మించామని,గతంలో కాంగ్రెస్ తలపెట్టిన భీమా, కోయిల్ సాగర్, కల్వకుర్తి, నెట్టెంపాడు ప్రాజెక్టులను తలదన్నే ప్రాజెక్టులను చేపట్టాం' హామీలతో అధికారంలోకి వచ్చి రైతుబంధు రైతు భరోసా రుణమాఫీ అన్ని తుంగలో తొక్కారని, మహిళలకు, రైతులకు, ఒకటేమిటి అన్ని కమ్యూనిటీలకు మోసం చేశారని మోసం చేస్తున్నారని త్వరలోనే ప్రజలు వారికి గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య,వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల. అశోక్,మాజీ ఎం.పి.పి కృష్ణా నాయక్,రఘుపతి రెడ్డి,కురుమూర్తి యాదవ్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ కర్రేస్వామి,వనం.రాములు,దిలీప్ రెడ్డి,వేణు యాదవ్, మాణిక్యం,చంద్రశేఖర్ నాయక్,ధర్మా నాయక్, హరిశంకర్ నాయుడు, పెద్దింటి.వెంకటేష్, రాజశేఖర్,ఎద్దుల.సాయికుమార్,గంధం.పరంజ్యోతి, నాగన్నయాదవ్,స్టార్.రహీమ్,ప్రేమ్ నాథ్ రెడ్డి,ఇమ్రాన్, హేమంత్ ముదిరాజ్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల.రాము, జోహే బ్, హారీఫ్, క్రాంతి కుమార్ మునయ్య,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రేరణ సదస్సు



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ) ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రేరణ సదస్సు నిర్వహించారు. టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎం. లక్ష్మీ నివాస్ మాట్లాడుతూ, "విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదువుతూ గొప్ప లక్ష్యాలను చేరుకోవాలి. పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు అందించాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్ఓ నాయకులు రఘు ముదిరాజ్, సుధాకర్, టిఎస్ఎస్ఓ రాజేంద్రనగర్ కమిటీ సభ్యులు, ప్రిన్సిపల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

# ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న నిరంజన్ రెడ్డి దంపతులు



**వనపర్తి, ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
వనపర్తి పట్టణం శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో శుక్రవారం మాజీ మంత్రి సింగిరెడ్డి దంపతులు పాల్గొన్నారు. 3వ వార్డ్ శ్రీ సీతారామలక్ష్మణ సహిత శ్రీ వీరాంజనేయ స్వామి నూతన ధ్వజస్తంభ,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డివాసంతి నిరంజన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణములో జరుగుతున్న యాగంలో పాల్గొన్నా దంపతులను వేదపండితులు ఆశీర్వదించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటి సభ్యులు పి.రమేష్ గౌడ్,వాకిటిశ్రీధర్,నీలస్వామి, ఎంఎం శ్రీనివాసులు,ఎర్రశీను,మాణిక్యం ,బండారుకృష్ణ,సూర్యవంశంయాదగిరి, చిత్తారి ప్రభాకర్ అద్వాని శ్రీనివాసులు గోనూరు వెంకటస్వామి అ హేమంత్ ముదిరాజ్ చిట్యాల.రాము, సునీల్ వాల్మీకి, జోహేబ్,ఇమ్రాన్, రామస్వామి, క్రాంతి కుమార్, మోహన్ యాదవ్ ముని కుమార్, బాలరాజు ,సుగురు శ్రీనివాసులు, మునయ్యా, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**గుడిపల్లి, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
గుడిపల్లి మండలం కోదండపురం గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ పద్మావతి గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం, వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం సందర్భంలో గ్రామవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:
ఇమెయిల్: neelagiriexpress@gmail.com
సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# బడంగ్‌పేట్ బీజేపీ నాయకుల నిరసన - కమిషనర్‌కు వినతిపత్రం

**బడంగ్‌పేట్, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బడంగ్‌పేట్ మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమాలు, అభివృద్ధి కొరతపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఖండిస్తూ, బీజేపీ నాయకులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి, రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి మరియు చిత్రం శ్రీనివాస్ కలిసి మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

**-కాలనీల సమస్యలపై స్పందన లేకపోవడం దారుణం**

బీజేపీ నాయకులు కమిషనర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో ప్రధానంగా రోడ్లు, పార్కుల నిర్వీర్యత, కాలనీల మౌలిక వసతుల లోపం, అలాగే ప్రభుత్వ స్థలాలు అక్రమ కబ్జాకు గురవుతున్న ఘటనలు ప్రస్తావించారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ సమస్యల పట్ల మౌనం వహించడం దారుణమని, ఆమె కబ్జాదారులను ప్రోత్సహిస్తున్నట్టు కనిపిస్తున్నదని ఆరోపించారు.



**నాలాల ఆక్రమణ - డ్రైనేజ్ వ్యవస్థకు ముప్పు**

'వెంకటేశ్ రావు" అనే వ్యక్తి నాలాను కబ్జా చేసి ఫంక్షన్ హాల్ నిర్మించడం వల్ల కాలనీ డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా ధ్వంసమవుతుందన్నది బీజేపీ నేతల ప్రధాన ఆరోపణ. అయితే, బీజేపీ నాయకులే మట్టిపోశారని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేయడం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు.

**-బీజేపీ నాయకులపై వ్యక్తిగత దూషణలు తగవులి**

బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగత దూషణలు మానుకోవాలని బీజేపీ నాయకులు హెచ్చరించారు. సమస్యలను పక్కదారి పట్టించడానికి బీజేపీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రజాసమస్యలపై పోరాటం కొనసాగింపు**

"ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటాం. అక్రమ కబ్జాలు, అభివృద్ధి లోపంపై నిరంతరంగా సమరశంఖం పూరిస్తాం" అని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ప్రమాదకర డ్రైనేజ్ పరిస్థితులు, నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ భూముల రక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# తిరుపతి విమానాశ్రయంలో రాష్ట్రంలోనే అతిపెద్ద రన్వే




**తిరుపతి, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఏపీ రాష్ట్రంలో తిరుపతి విమానాశ్రయంలో అంతర్జాతీయ విమానాలు ల్యాండ్ అయ్యేందుకు వీలుగా అతిపెద్ద రన్వే అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ విమానాశ్రయంలో ఉన్న 2,285 మీటర్ల రన్వేను రూ.156.16 కోట్లతో 3,810 మీటర్లకు విస్తరించారు. ఎయిర్పోర్ట్ డైరెక్టర్ మానే శ్రీనివాస్ మాట్లాడుతూ, "తిరుపతి విమానాశ్రయంలో రన్వేను విస్తరించడంతో, విశాఖపట్నం మరియు విజయవాడ విమానాశ్రయాల కన్నా పెద్ద రన్వే ఏర్పడింది" అని తెలిపారు.

# శ్రీశైల క్షేత్ర ఉత్తర ద్వారా సన్నిధి ఉమామహేశ్వరుడికి అభిషేకం చేసిన ఎమ్మెల్యే దంపతులు

**-21 సంవత్సరాలుగా శివ భక్తులకు అన్నదాన**

**బివనపర్తి,ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
శ్రీశైల క్షేత్రం ఉత్తర ద్వార సన్నిధి ఉమామహేశ్వర సన్నిధిలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గత 21 సంవత్సరాలుగా శివమాల ధారణ చేసి పాదయాత్ర చేసే స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నారు వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి.ఈ సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే దంపతులు ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం క్షీరాభిషేకం, జలాభిషేకం, పుష్ప అభిషేకాలు నిర్వహించారు.అన్నప్రసాదాన్ని తీసుకువచ్చి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు.అమ్మవారికి కుంకుమార్చన చేశారు.



ఆలాగే ఆలయ వేద పండితులు దంపతులిద్దరికీ వేద ఆశీర్వాదాలు అందించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని దంపతులకు ఇద్దరు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుప్రసిద్ధ ఉమామహేశ్వర క్షేత్రం, మహిమాన్వితమైనదని, ఆలయంలోని శివయ్యను అభిషేకిస్తే అనుకున్న కోరికలను నెరవేరుతాయని ఆది నుంచి ప్రతీది ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.శివరాత్రి ముందు ఈ క్షేత్రం భక్తులతో కిటికీటలాడుతుందని, ఇక్కడ గత 21 సంవత్సరాలుగా వచ్చిపోయే శివ భక్తులకు అన్నదాన వితరణ చేస్తున్నందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

**-సిపిఐ**



**వనపర్తి,ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మెడికల్ కాలేజీలో ఔట్సోర్సింగ్ మహిళా కార్మికుల పట్ల ప్రిన్సిపల్ అనుచిత వైఖరి పై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీరామ్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఎండవేడికి స్పృహ తప్పి పడిపోయిన మహిళా కార్మికురాలు పి సుజాతను వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి మాట్లాడారు. శుక్రవారం వనపర్తి ప్రభుత్వం మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఐదుగురు ఔట్సోర్సింగ్ మహిళా కార్మికులు పనిచేయడం లేదని నింద వేసి ప్రిన్సిపల్ విధులకు రానీయ లేదన్నారు. అబండాలు సరికాదని విధులలోకి వస్తామని ప్రాధేయపడినకనికరించలేదన్నారు. కనికరించి పిలుస్తారేమోనని ఆసుపత్రి గేటు వద్ద ఎండలో వేసి చూసారన్నారు. పి సుజాత అనే మహిళా కార్మికురాలు ఎండ తీవ్రతకు స్పృహ తప్పి పడిపోగా అంబులెన్స్లో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. తమపై నిందలను జీర్ణించుకోలేక కన్నీరు మున్నీరుగా సుజాత విలపిస్తోందన్నారు. తక్షణం ఐదుగురిని విధుల్లోకి తీసుకోవాలని, ప్రిన్సిపల్ వేధింపుపైఉన్నతాధికారులువిచారణ జరిపి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కళాశాల వద్ద ఏఐటీయూసీ, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ మాట తప్పింది, ప్రజలను మోసం చేసింది

**-కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్**

**షాద్ నగర్,ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఎన్నికలకు ముందు ఫ్రీ గా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే మాటతప్పి, తెలంగాణ ప్రజలను మోసం చేశారని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పై రేవంత్ రెడ్డి అప్పుడో మాట ఇప్పుడో మాట మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామని ప్రకటించి, ఇప్పుడు ప్రజలను మోసం చేసి మార్చి 31వ తేదీలోపు కడితే 25 శాతం రాయితీ ఇస్తాననడం మాట తప్పటమే



అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి ప్రభుత్వాన్ని ఎల్ఆర్ఎస్ అనేక రకాలుగా విమర్శించిన నేటి మంత్రులు కేసులుకోడా వేశారని,మరి నేడు ఇచ్చిన మాట తప్పి అధికారంలోకి రాగానే ఒక మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. రోజు కూలీ చేసే ప్రజలు, మధ్యతరగతి వాళ్ళు రూపాయి రూపాయి కూడబెట్టి కొన్న స్థలాలపై ప్రభుత్వాలు ఆదాయాలు సమకూర్చుకోవడం సిగ్గుచేటు అని, ప్రభుత్వం ఇలాంటి నిర్ణయాల వలన సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, లేని పక్షలో ప్రజల చేతిలో తగిన గుణపాఠం తప్పదని అన్నారు. కనుక వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని డిమాండ్ చేశారు.

## వికారాబాద్‌లో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో నాగర్ కర్నూల్ ఘనవిజయం



**వికారాబాద్, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో సబ్ జూనియర్ విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా 68-19 తేడాతో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాపై ఘనవిజయం సాధించింది. ఈ విజయాన్ని నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు మేకల శ్రీనివాసులు క్రీడాకారులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. క్రీడాకారుల అద్భుత ప్రదర్శనకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ విజయంతో నాగర్ కర్నూల్ జిల్లాకు మరింత గుర్తింపు లభించింది. ఈ కార్యక్రమంలో పలువురు క్రీడా అధికారులు, క్రీడాకారులు, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ పోటీలకు మంచి ఆదరణ లభించింది.

## వంగూరు సిపిఎం మండల కమిటీ సమావేశం



**వంగూరు, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూరు మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం భీమరాజు అధ్యక్షతన జరిగింది. సమావేశం ముగిసిన అనంతరం డేట్ బుక్ డే సందర్భంగా రాజకీయ సమీక్ష నివేదిక బుక్కు చదివి దీనిపై చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు చింత ఆంజనేయులు హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి బి. బాలస్వామి, కమిటీ సభ్యులు భీమరాజు తిరుపతిరెడ్డి, కంబాలపల్లి మధు, వాడాల లక్ష్మయ్య, మీసాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రఘుపతి పేట గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన వినోద్ గౌడ్ (26) నిన్న రాత్రి బైక్‌పై స్వగ్రామానికి వస్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన గుంతలో పడిపోయాడు. ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానం వచ్చి వెతికినప్పుడు రోడ్డుపక్కన గుంతలో గౌడ్ విగతజీవిగా కనిపించాడు. ఈ సంఘటనతో కుటుంబంలో విషాదం నెలకొంది.

## నేడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటన

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పర్యటన శనివారం రోజున 10:30ని లకు బ్రిలియంట్ కాలేజీ (బాట సింగారం)డ్రగ్స్ పై వ్యతిరేక ప్రతిజ్ఞ అవగాహన కార్యక్రమం. 11:30 అబ్దుల్లా పూర్ మెట్టు మండలానికి సంబందించిన (1 కోటి 63 లక్షల) కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణి ఇందిరా గార్డెన్స్(పెద్ద అంబర్ పేట్) 12:30 ని లకు రాందాస్ పల్లి చౌరస్తా లో 10 కోట్ల 50 లక్షల వ్యయం తో రోడ్డు పనులకు శంకుస్థాపన 1:00 గం లకు శ్రీ లక్ష్మి నరసింహ దేవాలయం(పోచారం, కర్ణం గూడ) 1:30 ని లకు బస్తీ దవాఖాన ప్రారంభం ఇబ్రహీంపట్నం టౌన్ 2:00 గం లకు బస్తీ దవాఖాన ప్రారంభం ఖానా పూర్ లో ప్రారంభిస్తారు.

## మంచాల ఎంఈఓ కు సీఐటీయూ నాయకుడు వినతి



**ఇబ్రహీంపట్నం,ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావలసిన పెండింగ్ బిల్లు, వేతనాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న కలెక్టరేట్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ మేరకు మంచాల మండలం ఎంఈఓ కార్యాలయంలో అధికారులకు సిఐటియూ నాయకులు పోచమోని కృష్ణ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులకు న్యాయం చేయాలి వినతిపత్రం అందజేశారు . సమస్యను పరిష్కరించే వరకు ఆందోళన చేస్తామను హెచ్చరించారు.

## చెట్టు = అమ్మ
## చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ గా జెడ్పి సిఈఓ యాదయ్య



**వనపర్తి,ఫిబ్రవరి 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా జెడ్పి సీఈవో ఏ యాదయ్య పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ నారాయణపేట జిల్లాకు బదిలీ అయిన నేపథ్యంలో జెడ్పి సీఈఓ యాదయ్య కు వనపర్తి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగిస్తూ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కలెక్టర్ గా యాదయ్య బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కున్న ఆరేళ్ల బాలుడు కాపాడిన అగ్నిమాపక సిబ్బంది



**మాసబ్ ట్యాంక్, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మాసబ్ ట్యాంక్, శాంతినగర్‌లోని ఒక అపార్ట్మెంట్లో ఆరేళ్ల బాలుడు లిఫ్టులో ఇరుక్కుపోయాడు. అపార్ట్మెంట్ వాసులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి బాలుడిని లిఫ్ట్ నుండి సురక్షితంగా బయటికి తీసుకొచ్చారు. ప్రాథమిక చికిత్స కోసం బాలుడిని నీలోఫర్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు

## చంద్రబాబు అంటే నీకెందుకంత భయం..!

-కేసిఆర్ పై టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యుడు "బక్కని నర్సింహులు" ఆగ్రహం
-కేసిఆర్ వ్యాఖ్యలపై టీడీపీ మండిపాటు
-తెలంగాణను నాశనం చేసిందే కేసిఆర్
-ఏ విజన్ లేని నాయకుడు కేసిఆర్
- చంద్రబాబు జోలికి వస్తే ఖబడ్దార్
-షాద్ నగర్ మీడియా సమావేశంలో "బక్కని" ఫైర్





**షాద్ నగర్, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంటే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎందుకంత భయమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు ప్రశ్నించారు. కేసీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆయన్ని తీవ్రంగా విమర్శించారు.
నర్సింహులు మాట్లాడుతూ, ప్రాంతాల పేరిట వైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్థబుద్ధితో వ్యవహరించిన కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల విజన్ కలిగిన నాయకుడని అభివర్ణించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 20-20 విజన్ ద్వారా అభివృద్ధి చేసిన చంద్రబాబు, ప్రస్తుత తరుణంలో 2047 విజన్ కలిగిన నాయకుడని వివరించారు. మాజి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విజన్ లేని నాయకుడని విమర్శించారు.
ఇతర ప్రాంతీయ వైషమ్యాలను రెచ్చగొట్టి ఇరు ప్రాంతాలను విడదీసిన కేసీఆర్, ముఖ్యమంత్రిగా అయ్యాక ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సహాయం చేయకుండా, చంద్రబాబుపై విషం కక్కుతుండటం ఆశ్చర్యమన్నారు.

**చరిత్ర విశ్లేషణ**
బక్కని నర్సింహులు, పూర్వంలో ఈ ప్రాంతాన్ని పాలించిన కులి కుతుబ్ షా, నిజాం, జయంత్ నాథ్ చౌదరి, ఎంకే వెల్లోడి, బూర్గుల రామకృష్ణారావు వంటి ప్రముఖులను గుర్తు చేశారు. ఈ చరిత్రలు కేసీఆర్‌కు తెలియవా అని ప్రశ్నించారు. హైదరాబాదు రాష్ట్రంలో తిరుపతిలో మిలిటరీ సెంటర్ ఏర్పాటు చేయాలని పుస్తకంలో ప్రస్తావించలేదా అని పేర్కొన్నారు.
తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యుడిగా గెలవలేదా? అని నర్సింహులు ప్రశ్నించారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రాంతంలో భూముల విధ్వంసం సృష్టించడం, ధరణి పేరుతో రైతుల భూములను కొల్లగొట్టడం నిజం కాదా అని ప్రశ్నించారు.
మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని నర్సింహులు హెచ్చరించారు. ఆయన, "చంద్రబాబు జోలికి వస్తే ఖబడ్దార్" అంటూ కేసీఆర్‌ను హెచ్చరించారు.

## మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన

-పవార్‌కు చేయి అందించి..మంచినీళ్లు ఇచ్చిన మోడీ



**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 98వ అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో ఆసక్తికర ఘటన జరిగింది. విజ్ఞాన్ భవన్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ నడుమ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి మోదీ సాయం చేయడంతో పాటు, తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి పవార్‌కు అందించారు. దీంతో అక్కడున్న వారంతా చప్పట్లతో హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. మరాఠి భాషకు కొన్ని నెలల క్రితం కేంద్రం శాస్త్రీయ భాష హోదా కల్పించింది. ఈ నేపథ్యంలో దాదాపు 71 ఏళ్ల తర్వాత ఢిల్లీ వేదికగా రెండోసారి ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. తొలిసారి జవహర్‌లాల్ నెహ్రూ ఢిల్లీలో మరాఠా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా శరద్ పవార్.. మోదీని ప్రశంసించారు

## మనోగతం

# మాతృభాషా వికాసమే మానవ జాతికి ప్రకాశం

### (అమ్మ భాష అందరి శ్వాస కావాలి)

ఏ భాష చెణుకైన ఏ యాస చినుకైన తనలోన కలుపుకుని తరలింది తెలుగు
శాంతికి కపోతమై క్రాంతి జలపాతమై నిత్యవర్ధిష్ణువై నిలిచింది తెలుగు

నేనెంతగానో అభిమానించే కవి శ్రీ సింగిరెడ్డి నారాయణ రెడ్డి గారు రాసిన ఈ మాటలు తెలుగు భాష ఔన్నత్యాన్ని, తెలుగు జాతి గొప్పతనాన్ని ఆవిష్కరిస్తాయి. చక్కని పలుకుబడుల వెలుగులతో, నుడికారాల సొబగులతో విరాజిల్లుతున్న తెలుగు భాష నాది అని చెప్పుకోవడానికి నేను గర్విస్తాను. ప్రపంచ యవనికపై ఓ భారతీయుడిగా, ప్రత్యేకించి తెలుగు వాడిగా దక్కిన గుర్తింపు నాకెంతో ఆనందాన్ని, సంతృప్తిని అందించాయి. గత రెండున్నరేళ్ళుగా యువతను కలవడం, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం, కాలంలో వస్తున్న మార్పులను బేరీజు వేసుకుంటూ భవిష్యత్ కు దిశానిర్దేశం చేయడం లాంటివి నిత్యకృత్యాలుగా ముందుకు సాగుతున్నాను. ఈ నేపథ్యంలో ఈతరం యువతరం మాట్లాడే తెలుగు భాషను చూస్తుంటే ఒకింత ఆందోళన కలుగుతోంది. సాంకేతికంగా, సామాజికంగా వారి అభివృద్ధిని చూసి ఆనందించాలా, మన్ను చాటునున్న తల్లివేరును మరచి ఆకాశానికి నిచ్చెనలు వేస్తున్న వారి భవిష్యత్తును తలచుకుని ఆందోళన చెందాలో అర్థం కాని పరిస్థితి.

చాలా మంది అనుకోవచ్చు. మన భాషతోనే పనేంటి అని. భవిష్యత్ తరాలు ఇంకో భాషలో నిష్ణాతులు అవుతున్నారని. భాష గురించి నేను ఇంతగా తపన పడటానికి కారణం అందులోనే దాగి ఉన్న మన సంస్కృతి – సంప్రదాయాలు, కట్టు బొట్లు – కట్టుబాట్లు, ఆటపాటలు – ఆటుపోటులు, వేడుకలు– వాడుకలు, సర్దుబాట్లు – దిద్దుబాటలు, చెలిమి – కలిమి, విలువలు – సుగుణాలు... ఇలా ప్రతి ఒక్కటి భాషతోనే ముడిపడి ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే మన అస్తిత్వానికి, సుస్థిరమైన కోటను నిర్మించేది మన మాతృభాషే. భవిష్యత్ తరాలు అసలు 'నీవెవరు..?' అని ఒక ప్రశ్న అడిగినప్పుడు, మనకంటూ గర్వంగా చెప్పుకోవడానికి ఓ సమాధానం మన భాష, సంస్కృతులే. ఇప్పటికే కాలగమనంలో అంతరించిన ఎన్నో భాషలు, సంస్కృతులు, జాతుల చరిత్ర నుంచైనా మనం నేర్చుకోవలసింది ఎంతో ఉంది. వలస పిట్టలకు సైతం వాటి సొంత నెలవులు ఏవో తెలుసు. చివరికి కడలిలో కలిసే వరకూ, ప్రతి నదికీ తనదైన ప్రత్యేక కథ కూడా ఉంటుంది. అలాంటిది ప్రకృతినే శాసిస్తున్నాను అనుకుంటున్న మనిషికి ఓ చిరునామా అవసరం లేదా. మనమేంటి, మన పునాదులేంటి, మన పెద్దల ఆచారాలేంటి, వాళ్ళు అందించిన నిక్షేపమైన లక్షణాలు, ఉగ్గుపాలతో రంగరించి మన రక్తంలో నింపిన విలువలు, పరాయి పాలకులు సైతం దోచుకోలేని ధర్మగుణాలు... ఇలా ఏది చెప్పుకోవాలన్న మనకు గతం గురించి తెలిసి ఉండాలి. ఇందు కోసం భాష కచ్చితంగా తెలిసి ఉండాలి. ఇప్పుడు మనం చూస్తున్నాం కదా తవ్వకాల్లో దొరుకుతున్న ఆధారాల మీద భాషను తెలుసుకోలేక, ఎన్ని విలువైన విషయాలను కోల్పోతున్నామో. ఆ పరిస్థితి మన భవిష్యత్ తరాలకు రాకూడదంటే మన భాషను మనం కాపాడుకుని తీరాలి.

తెలుగు పద్యమే తెలియకుంటే... మనకు మాత్రమే ప్రత్యేకమైన అవధాన విద్య గొప్పతనం ఎలా తెలుస్తుంది..? తెలుగు మహాభారతం గురించి తెలియకుంటే తెలుగు వారి విలువలు ఎలా తెలుస్తాయి..? పోతన భాగవతం రుచి చూడకుంటే తెలుగింటి చిన్ని కృష్ణుడి అల్లరి చేష్టలను ఆనందించగలమా..? ఆముక్తమాల్యద గురించి తెలియకుంటే కృష్ణ దేవరాయల వైభవం ఎలా తెలుస్తుంది..? అన్నమయ్య, రామదాసు, త్యాగయ్యల కీర్తనలు తెలియకపోతే.. తెలుగు నేల మీద విరాజిల్లుతున్న భగవంతుడి లీలా విలాసం ఎలా తెలుస్తుంది..? విశ్వనాథ కిన్నెరసాని పాటల గురించి తెలియకుంటే తెలుగింటి ఆడపిల్లల సుగుణాలు ఎలా తెలుస్తాయి..? రాజశేఖర చరిత్రము తెలియకుంటే కందుకూరి వీరేశలింగం గారు ఆకాంక్షించిన సామాజిక మార్పు ఎలా సాధ్యమౌతుంది..? ఇలా భవిష్యత్తును తెలియజేసే క్రాంతదర్శి , గతాన్ని చూపిస్తూ జాగ్రత్తలు చెప్పే మార్గదర్శి మన సాహిత్యమే అని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. మన చరిత్రను మన కాపాడుకోకపోతే, భవిష్యత్ లో మన వైభవం గురించి తెలియని ఎవరో లోకువగా చెప్పే చరిత్రే, మన చరిత్ర ఏమో అన్న ఆత్మన్యూనతలో పడి కొట్టుమిట్టాడాల్సి వస్తుంది. ప్రస్తుతం పరాయి దేశాలు రాసిన చరిత్రనే గొప్పగా నెత్తిన పెట్టుకుని, మన గత వైభవాన్ని మరచిపోయిన జ్ఞాపకాల నుంచి అయినా మనం మేలుకుని, నేటి మన చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉంది. వేగంగా ప్రపంచ చరిత్ర మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అనేక దేశాల ఘనత వెనుక కచ్చితంగా ఓ భారతీయుడు ఉన్నాడనే విషయాన్ని చెప్పడానికి నేను గర్వపడుతున్నాను. అందులో తెలుగు వారు కూడా ఎంతో మంది ఉన్నారని చెప్పుకోవడానికి మనమంతా గర్వించాలి.

సాహిత్యాన్ని కాపాడుకోవాలంటే ముందుగా భాషను కాపాడుకోవాలి. భాషను కాపాడుకోవాలంటే పెద్దగా కష్టపడాల్సిన పనేం లేదు. పరీక్షల్లో వంద మార్కులు అవసరం లేదు. పుంఖాను పుంఖాలుగా సాహిత్యాన్ని రాయాల్సిన అవసరం లేదు. అవసరం లేని చోట కూడా మన భాషను ఇరికించే ప్రయత్నాలూ అవసరం లేదు. మన నాలుకల మీద భాషను బతికించుకోగలిగితే చాలు. మన పిల్లలకు నాలుగు మాటలు నేర్పించగలిగితే చాలు. భాష మనుగడ గంగాప్రవాహంలా సాగుతుంది. అసలు భాషను బతికించేది భాషావేత్తలో, సాహితీ వేత్తలో కాదు. వీధుల్లో పూలు, కూరగాయలు అమ్మే వాళ్లు. పొలాల్లో పని చేసుకునే గ్రామీణులు. సంప్రదాయలతో పాటలు కట్టిన జానపదులు. అన్నింటికీ మించి కళాకారులు. వీళ్ళ చేతుల్లోనే భాష భవిష్యత్ తరాలకు చేరుతుంది. వారి నుంచి స్ఫూర్తి పొందిన సాహిత్యం ద్వారా కూడా భాష, తద్వారా సంస్కృతి మనుగడలోకి వస్తాయి. ముఖ్యంగా మాటల పుట్టుకే భాషకు జీవగఱ్ఱ. ఈరోజు చాలా మంది రాస్తున్నప్పటికీ వారికి పర్యాయపదాలు, నానార్థాలు వంటి వాటి మీద అవగాహన లేకపోవడం వల్ల



ముప్పవరపు వెంకయ్య నాయుడు
మాజీ ఉపరాష్ట్రపతి.

ఆయా రాతలు రసవత్తరం కాలేకపోతున్నాయి. వారి సాహిత్యంలో గొప్ప ఆలోచనలు ఉన్నప్పటికీ, రసస్ఫూర్తి కొరవడి రుచించడం తగ్గిపోతోంది. ఉదాహరణకు ఓ సందర్భంలో నంది తిమ్మన కవిని పొగుడుతూ తెనాలి రామకృష్ణుడు...

మా కొలది జానపదులకు
నీ కవనపు ఠీవి యబ్బునే ! కూపనట
ద్భేకములకు గగన (నాక)ధునీ
శీకరముల చెమ్మ నంది సింగయ తిమ్మా !

అని అంటారు. నిజానికి రామకృష్ణుడు కూడా పెద్ద కవిరాజే. అయినప్పటికీ తానో జానపదుణ్ని మాత్రమే అని వినియాన్ని ప్రకటించారు. ఇంతలో రాయల వారు "గగన ధుని" అనే పదాన్ని "నాక ధుని" అని మార్చమని చెబుతారు. ఇంకా రసవత్తరంగా ఉందని ఏకంగా రాయల వారిని రామకృష్ణుడు అభినందించారని చరిత్ర. ఈ పద్యం చిన్నతనంలో నాలో గొప్ప ఆసక్తిని కలిగించింది. గగనధుని, నాకధుని అంటే ఏమిటనే ఓ కుతూహలం కలిగింది. ఇక్కడ ధుని అంటే నది. ప్రతి నది గంగతో సమానం గనుక, గగన ధుని అంటే ఆకాశ గంగ, నాకము అంటే స్వర్గం కాబట్టి నాక ధుని అంటే సురగంగ. నంది తిమ్మన వంటి కవిత్వం రాయాలంటే, రామకృష్ణుడు వంటి వారికి అసాధ్యమట. కప్పలు ఆకాశ గంగను అందుకోగలవా అంటూ రామకృష్ణుడు చమత్కరిస్తే, తిమ్మన గారి కవిత్వం ఆకాశ గంగ కాదు, సురగంగ అంటూ రాయల వారు మరింత సొబగులు అద్దారు. ఈ పద్యం గురించి ప్రస్తావన రాబట్టే కదా ఆ పదాలకు అర్థాలు తెలుసుకున్నాం. ఆ చరిత్రను అవగతం చేసుకున్నాం. అదే విధంగా సాహిత్యంతో పరిచయం లేకపోతే మన గతాన్ని గుర్తించలేని పరిస్థితుల్లో పడి పోతాం. మన ఆటలు, పాటలు, సంప్రదాయాలు, ఆహారపు అలవాట్లు, ఆహార్య విధానాలు... ఇలా ప్రతి ఒక్కటి మన ప్రాచీన సాహిత్యంలో కనిపిస్తాయి. ఎలాంటి సమస్యలు ఏయే ఆహారాలు ఔషధంగా పని చేస్తాయో మన కవులు వివరించారు. ఏయో పండుగలను ఎలా నిర్వహించుకునే వారమో తెలిపారు. వాతావరణ మార్పుల తగ్గట్టు ఏయో జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపారు. ఇలా సాహిత్యంలో కొన్ని తరాల అనుభవాలను, జ్ఞాపకాలను ఆమూలాగ్రం అందించారు.

భాష సామాన్యులకు సైతం చేరాలన్నది మన పెద్దల ఆకాంక్ష. అందులో తప్పేం లేదు. అయితే మనం ఆ విషయాన్ని అర్థం చేసుకోవటంలో సఫలం కాగలిగామా అన్న సందేహం నాకు కలుగుతుంటుంది. భాషాభివృద్ధి అంటే ఇప్పుడు ఉన్నదాని కంటే ఉన్నతంగా ఎదగటమే తప్ప, అదేంటో కూడా తెలియని తనంలోకి వెళ్ళిపోవటం కాదు. శ్రీ గిడుగు రామ్మూర్తి పంతులు గారు, శ్రీ కాళోజీ నారాయణ రావు లాంటి వారు, సామాన్యులకు సైతం భాష అందాలని ఆకాంక్షించారు. ఆ క్రమంలో ఆధునిక భాష అందరి భాషగా మారింది. అయితే మనదైన సాహిత్యానికి మాత్రం దూరమైపోతున్నాం. మన పద్యాలను అర్థం చేసుకోగలిగే పరిస్థితి లేదు. ఒకప్పుడు గ్రామాల్లో నిరక్షరాస్యులు సైతం మహాభారత పద్యాలను అనర్గళంగా చెప్పేవారు. ఇవాళ చేతుల్లో డిగ్రీలు ఉన్నప్పటికీ తప్పులు లేకుండా రాయగలిగే వారి సంఖ్య పెరుగుతూ పోతోంది. భాష సులభంగా మారటంలో తప్పు లేదు. కానీ పేలవంగా మారితేనే సమస్య. ముఖ్యంగా అంతర్జాలంలో భాషను చూస్తుంటే నా ఆందోళన రెట్టింపు అవుతోంది. ఓ పద్ధతి లేకుండా, పదాలకు కనీసం అర్థం తెలియకుండా, ఏం రాస్తున్నామన్న స్పృహ కూడా లేకుండా రాస్తున్నారు. యాంత్రిక అనువాదం వాడుతున్నారని అర్థం అవుతోంది గానీ, అసలు అవగాహన లేకుండా వాడితే ఇలాంటి సమస్యలే వస్తాయి. ఆ పరిస్థితిలో మార్పు రావాలి. ఓ సమగ్రమైన భాషా విధానం ఇందుకు బాటలు వేస్తుంది. ప్రత్యేకించి భాషకు వ్యాకరణం అత్యంత ఆవశ్యకం. వ్యాకరణానికి దూరమైన భాష, ఆత్మ లేని శరీరం లాంటిది. ఓ విధంగా భాష పేలవంగా తయారు కావడానికి, కనీసం తెలుగు పద్యాలకు అర్థం తెలుసుకోలేని పరిస్థితుల్లో ఈ తరాలు ఉండడానికి కారణం వ్యాకరణానికి దూరం కావడమే అని కూడా భావిస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా అనేక తెలుగు సంస్థలు ఉన్నాయి. వీరంతా భాషను కాపాడుకోవడానికి ఏదో రకంగా సేవ చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ సమస్య క్షేత్ర స్థాయిలో కనిపిస్తూనే ఉంది. మాతృభాష పట్ల తల్లిదండ్రులకు మమకారం లేకపోతే, పిల్లలకు ఎలా చేరుతుంది. ఇటీవల కాలంలో తమ పిల్లలకు ఇంగ్లీషు బాగా రావాలన్న సానుకూల దృక్పథంతోనే తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం చదువులను ఆశ్రయిస్తున్నారు. మీడియం మారితే మార్కులు రావచ్చు, ఇంగ్లీషు రావచ్చు. కానీ తెలివితేటలు రావనే విషయాన్ని మరువ కూడదు. ప్రత్యేకించి ప్రాథమిక విద్య మాతృభాషలో సాగాలన్నది నా ఆకాంక్ష. ఇది నేను మాత్రమే చెబుతున్న మాట కాదు, విద్యా రంగంలో విశేష కృషి చేసిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వంటి మహనీయులు చెప్పిన మాట కూడా. మాతృభాషలో సాగే ప్రాథమిక విద్య మానసిక పరిపక్వతకు బాటలు వేస్తుంది. మాజీ రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం తన విద్యార్థి జీవితం గురించి చెప్పిన మాటల్లో మాతృభాషా బోధన తనకెంతో ఉపయోగపడిందని పేర్కొన్నారు. ఈ స్ఫూర్తిని తల్లిదండ్రులు అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. జీవితం అంటే మార్కులు కాదు, తెలివితేటలు. ఎదుగుదల అంటే ఆంగ్లంలో మాట్లాడటం కాదు, ఏ పరిస్థితిలోనైనా తొణకని ప్రజ్ఞను సాధించుకోగలగడం. దానితో పాటు తరగతి పుస్తకాలే తప్ప, ఇతర పుస్తకాలను చదివే అలవాటు క్రమంగా తగ్గిపోతోంది. దాని వల్ల కూడా యువతరం మాతృభాషకు దూరమౌతోందని నా అభిప్రాయం. శ్రీ గురజాడ అప్పారావు గారు తమ సాహిత్యంలో ఓ చోట "ఆయన ఆంగ్లంలోనే అంత గొప్పగా రాస్తే, మాతృభాషలో ఇంకెంత గొప్పగా రాస్తారో" అని ఓ పాత్ర చేత పలికిస్తారు. ఇది వాస్తవం. మన ఆలోచనలకు సరైన బాటలు వేసేది మాతృభాషే. పరభాషా రంగుటద్దాల్లోంచి చూస్తే నిజమైన మాతృభాషలోని వెలుగు పూర్తిగా అవగతం కాదన్నది నిర్వివాదాంశం. భారతప్రభుత్వం ఇంజనీరింగ్, మెడిసిన్ సహా ఉన్నత విద్యలన్నింటినీ మాతృభాషలో బోధించే కార్యక్రమాలు చేపట్టడం ఆనందించదగిన అంశం. అదే సమయంలో ఆయా రాష్ట్రాలు మాతృభాష పట్ల సరైన ఆసక్తి చూపించకపోవడం ఒకింత ఆందోళన కలిగించే అంశం. భారతీయ నూతన విద్యావిధానం సైతం మాతృభాషలో ప్రాథమిక విద్య సాగాలని తెలియజేసింది. ఈ నేపథ్యంలో నూతన విద్యావిధానంపై అన్ని రాష్ట్రాలు దృష్టి సారించాలి. దానితో పాటు పరిపాలన మాతృభాషలో సాగకుంటే ఎన్ని చర్యలు తీసుకున్నా, ఏ విధమైన ప్రయోజనం ఉండదు. సాధారణ ప్రజలకు ప్రభుత్వం ఉత్తర్వులు అర్థం కాకుంటే, పరిపాలనకు ప్రయోజనం ఏముంటుంది. పారదర్శక పాలన అని చెప్పుకోవడానికి ఏ ప్రభుత్వానికి మాత్రం హక్కు ఉంటుంది. తల్లిదండ్రుల్లో మాతృభాషలో బోధన పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలు చేపట్టాలి. మన భాషను మనం గుర్తించకుంటే, ఎవరు గుర్తిస్తారు. మన భాషను మనం అభివృద్ధి చేసుకోకపోతే ఎవరు చేస్తారు. ఈ విషయాన్ని ప్రభుత్వాలు తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉంది. దానితో పాటుగా కోర్టు తీర్పులు ప్రజల భాషలో అందుబాటులోకి రావలసిన అవసరం ఉంది. ఇంజనీరింగ్, మెడిసిన్ వంటివి సాంకేతిక పదాలతో కూడుకున్నవి గనుక, వాటిని మన భాషలోకి తీసుకురావడం ఆలస్యం కావచ్చు గానీ... కోర్టు తీర్పులను భారతీయ భాషల్లోకి అనువదించి ఇవ్వడం ప్రభుత్వాలకు పెద్ద కష్టం కాకపోవచ్చు. ఇక్కడ కావలసిందల్లా నిధులు, వనరులు మాత్రమే కాదు, మాతృభాష పట్ల నిజాయితీతో కూడిన శ్రద్ధ, నిబద్ధత, కార్యదీక్షలు మాత్రమే. అనువాదాల విషయంలోనూ సమగ్రంగా దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. ఈ మధ్యకాలంలో కొన్ని అనువాదాలు చూస్తుంటే, కనీస సూత్రాలకు తిలోదకాలు ఇచ్చినట్లు కనిపిస్తోంది. అనువాదం జరిగినప్పుడు ప్రాంతీయ అలవాట్లు, కట్టుబాటులు, సంప్రదాయాలను దృష్టిలో ఉంచుకోవాలి. అనువాదాన్ని ఓ పాఠ్యాంశంగా ప్రాథమిక స్థాయి నుంచి బోధించడం ద్వారా పలు భాషల మీద విద్యార్థులకు అవగాహన, ఆసక్తి కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా వల్లె వేయించే పద్ధతికి స్వస్తి చెప్పి, విద్యార్థుల మనోవికాసాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ రాష్ట్రాలు విద్యారంగం మీద దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. ఇక్కడ గమనించాల్సిన మరో అంశం మౌఖిక భాష వేరు, లిఖిత భాష వేరు, సాహిత్యం వేరు, సంస్కృతి వేరు, సంప్రదాయం వేరు. అయితే ఇవన్నీ ఒకదాని మీద మరొకటి ఆధారపడి ఉంటాయి. భాషను సమగ్రంగా కాపాడుకున్నప్పుడు మాత్రమే ఇవన్నీ మనుగడ సాగించగలవు. భాషను కాపాడుకోవడం అనే అంశాన్ని అనేక కోణాల్లో ఆలోచించి అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందు చెప్పినట్లు పుస్తకాలు అచ్చు వేస్తేనో, ఆర్థిక ప్రోత్సాహకాలు ఇస్తేనో భాషను కాపాడుకోవడం సాధ్యం కాదు. తల్లిదండ్రులు మాతృభాష పట్ల మమకారం కలిగి ఉండాలి. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మాతృభాష పట్ల ప్రేమను పెంచాలి. ప్రభుత్వాలు మాతృభాషలో చదువుకున్న వారికి ఉద్యోగాల్లో సరైన అవకాశాలను పెంచాలి. కేవలం అప్పుడు మాత్రమే మాతృభాష మనుగడ సాధ్యం అవుతుంది. ఇది తెలుగుకే కాదు, ప్రపంచంలోని అన్ని మాతృభాషలకు వర్తిస్తుంది. ఈ మధ్యకాలంలో కృత్రిమమేధ అన్ని రంగాల మీద తన ప్రభావాన్ని చూపుతోంది. త్వరలో అనువాదం విషయంలో అద్భుతాలు సాధించగలమని నా ప్రగాఢ విశ్వాసం. ఈ నేపథ్యంలో మాతృభాషలను కాపాడుకోవడానికి మంచి అవకాశం దొరికింది. కృత్రిమ మేధను ఆయా రాష్ట్రాల భాషల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. మిగతా విషయాల్లో పక్కన పెడితే, భాష విషయంలో మాత్రం చైనా లాంటి దేశాల నిబద్ధత అభినందించదగినది. సాంకేతికతను తమ భాషలోనే, తమ ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్న వారి చొరవ ఆదర్శనీయమైనది. ప్రపంచంలో ఇలాంటి దేశాలు ఎన్నో ఉన్నాయి. అలాంటి ఎన్నో రాష్ట్రాలు, మరెన్నో భాషలు మన దేశంలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కృత్రిమ మేధను మన భాషల్లో అభివృద్ధి చేసే ప్రయత్నాలు ముమ్మరం కావాలి. ప్రపంచంలోని ఏ విషయాన్ని అయినా మన మాతృభాషలో క్షణాల్లో అందించగలిగే వెసులుబాటు దొరికితే అంతకు మించిన దన్ను భాషకు ఇంకేం ఉంటుంది. ఈ విషయం మీద ప్రభుత్వాలు దృష్టి కేంద్రీకరించడంతో పాటు, భవిష్యత్ లో మాతృభాషను కాలపరీక్షల నుంచి కాపాడుకోవాలని ఆకాంక్షిస్తూ... అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

జైహింద్.
మీ ,
ముప్పవరపు వెంకయ్య నాయుడు
మాజీ ఉపరాష్ట్రపతి.

# ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా ఎన్నిక సందర్భంగా

## వాసవి యువసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**ఢిల్లీ, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఢిల్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు, అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు పూజ అనంతరం స్వీట్లు పంచుకుని ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. వాసవి యువసేన అధ్యక్షుడు చెవ్వ ప్రమోద్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆర్యవైశ్య మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రేఖ గుప్తా హర్యానాలోని నాందేడ్‌లో 1974లో జన్మించారు. రెండేండ్ల వయసులో కుటుంబంతో ఢిల్లీకి వలసవెళ్లారు. ఢిల్లీ యూనివర్సిటీలో ఎల్ఎల్బి పూర్తి చేశారు. ఆమె ఏబీవీపీ నుండి తన రాజకీయ ప్రయాణం మొదలుపెట్టి, కార్యదర్శి, మహిళ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులుగా, కౌన్సిలర్‌గా,



రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయి, 2025లో భారీ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వాసవి యువసేన కమిటీ సభ్యులు డివి నారాయణ, గంధం ప్రసాద్, కంచర్ల శ్యాంసుందర్, హకీమ్ కిషోర్, బాదం పరమేష్, కొండూరు కిరణ్ కుమార్, సంబు పాండు, దర్శి సాయి రాజా, లీలాధర్ గుప్తా, మలిపెద్ది చంద్రశేఖర్, ట్ర బలరాముడు, మిడిదొడ్డి శ్రీనివాసులు, సాయి ప్రకాష్, కందికొండ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల ఉన్నత విద్య కేజీబీవీ లక్ష్యం

### – డీఈవో రమేష్ కుమార్

**కల్వకుర్తి, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

బాలిక విద్యను బలోపేతం చేయడం కేజీబీవీ ప్రధాన లక్ష్యమని, అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న బోధన విధానం, ఆహార మెనూ, స్టోర్ రూమ్ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య అందించడం




కేజీబీవీల లక్ష్యం అని డిఇఓ తెలిపారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని, నాణ్యమైన ఆహారం అందించాలని సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో మాట్లాడుతూ, రానున్న ఇంటర్ పదో తరగతి పరీక్షలకు సిద్ధంగా ఉండాలన్న ఆయన, వారి సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థినులకు తెలిపారు. కేజీబీవీ లో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ యస్.ఓ రమాదేవి, ఉపాధ్యాయులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ట్రంప్ ఆరోపణలపై కూపీ లాగుతున్న ప్రభుత్వం

### -ఎన్నికల ఖర్చు వ్యవహారంపై దృష్టి సారించిన అధికారులు

**న్యూఢిల్లీ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారయి. దీనిపై ప్రభుత్వం కూపీ లాగే పనిలో పడింది. ఈ వ్యవహారంపై తాజాగా భారత ప్రభుత్వం స్పందించింది. ఓటింగ్‌ను పెంచడం ద్వారా భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది. దీనిపై సంబంధిత విభాగాలు దృష్టి సారించాయని వెల్లడించింది. యూఎస్ కార్యకలాపాలు, నిధులకు




సంబంధించి అమెరికా ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించిన సమాచారాన్ని చూశాం. అవి తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యం ఆందోళనలకు దారితీశాయి. ఈ దశలో దీనిపై బహిరంగంగా మాట్లాడటం తొందరపాటే అవుతుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తాం‘ అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు.ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత వివిధ దేశాలకు అమెరికా చేసే సాయంపై పునఃసమీక్ష చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా యూఎస్ఎయిడ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ క్రమంలో భారత్‌లో ఓటింగ్ శాతం పెంచేందుకు 21 మిలియన్ డాలర్లు యూఎస్ఎయిడ్ ఖర్చు చేసిందనే విషయాన్ని డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. ఆ దేశంలో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోందన్న ఆయన.. ఈ విషయాన్ని భారత్‌కు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు.

# రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతిని కలిసిన

# ఢిల్లీ సీఎం రేఖా గుప్తా

**న్యూఢిల్లీ, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా బీజేపీ నాయకురాలు రేఖా గుప్తా  బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ మధ్యాహ్నం ఆమె రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్  ను కలిశారు.ముందుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సీఎం రేఖా గుప్తా.. అక్కడ ద్రౌపదీ ముర్మును మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్ ఎన్‌క్లేవ్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇద్దరితోనూ సీఎం ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి కార్యాలయాలు ఎక్స్ వేదికగా పోస్టు చేశాయి. కాగా, ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా గురువారం మధ్యాహ్నం ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. రామ్‌లీలా మైదానంలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు.



మంత్రులుగా పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా, మన్‌జీందర్ సింగ్ సిర్సా, ఆశిష్ సూద్, రవిందర్ ఇంద్రాజ్ సింగ్, పంకజ్ సింగ్ సైతం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం సచివాలయంలో రేఖా గుప్తా సీఎంగా బాధ్యతలు స్వీకరించారు. సాయంత్రం మొదటి మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఇందులో నిర్ణయం తీసుకున్నారు. కాగా, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయ్యింది. ఆర్థిక, రెవెన్యూ శాఖలను సీఎం రేఖా గుప్తా తన వద్ద ఉంచుకున్నారు.

# ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీపై చర్యలకు ఎస్ఎఫ్ఐ డిమాండ్




**జడ్చర్ల, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జడ్చర్ల మండల కేంద్రంలో ఉన్న ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ, ఇటీవల 80 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయినందున యాజమాన్యం వారిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. యజమాని నిర్లక్ష్యం కారణంగా ఈ ఘటన జరిగిందని మండిపడ్డారు. యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని  హెచ్చరించారు.

# నూతన మహిళా సంఘాలు ఏర్పాటు చేయాలి

### – కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్



**కల్వకుర్తి, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలో కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్ ప్రకటించారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో పట్టణ మహిళా సంఘాల రిసోర్స్ పర్సన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, మహిళా సంఘాలకు శ్రీనిధి బ్యాంకు ద్వారా లోన్లను మంజూరు చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. సమావేశంలో పాల్గొన్న అధికారులు, రిసోర్స్ పర్సన్లు ఈ విషయంపై చర్చించి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

# బంగారు ఆభరణాల చోరీ కేసు

### – దొంగల పట్టివేత

**ఆమనగల్లు, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గాంధీ నగర్ కాలనీలో నివసించే రొయ్యల లక్ష్మమ్మ ఇంట్లో జనవరి 30  నాడు జరిగిన 9 తులాల 2 గ్రాముల బంగారు ఆభరణాల చోరీ కేసులో గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి అల్మారాను పగలగొట్టి ఆభరణాలను దొంగిలించారు. దర్యాప్తులో భాగంగా, షాద్‌నగర్ ఏసిపి ఆదేశాల మేరకు ఆమనగల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు ఆమనగల్లు ఎస్సై ఆధ్వర్యంలో ప్రత్యేక టీం ఏర్పాటు చేసి, నేనావత్ చంద్రమోహన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా, అతడు నేరం ఒప్పుకున్నాడు. దొంగిలించబడ్డ బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని, అతడ్ని రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన ఆమనగల్లు ఎస్సై వెంకటేష్ మరియు క్రైమ్ కానిస్టేబుల్స్ రఘునాయక్, శివలను ఆమనగల్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ అభినందించారు.

# నల్లగొండ ఎస్పీ వినూత్న కార్యక్రమం

### – "మీట్ యువర్ ఎస్పీ"

**నల్లగొండ, ఫిబ్రవరి 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ప్రజా సమస్యల పరిష్కార దిశగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా, ఎస్పీ శరత్ చంద్ర పవార్ వ్యక్తిగతంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని పోలీస్ స్టేషన్లలో ఈ కార్యక్రమం నిర్వహించగా, జిల్లాలోని అన్నిచోట్ల ఈ కార్యక్రమం విస్తరించనుంది. శనివారం, 22 ఫిబ్రవరి 2025, ఉదయం 11 గంటలకు డిండి పోలీస్ స్టేషన్లో "మీట్ యువర్ ఎస్పీ" కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమంలో బాధితుల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా పరిశీలించి, సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోనున్నారు. ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి వ్యక్తిగతంగా తెలియజేసి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆ రెండు కేసులు కొట్టేయండి

### –హైకోర్టులో కేటిఆర్ రెండు వేర్వేరు పిటిషన్లు

**హైదరాబాద్,(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్‌ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్ లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బిజినెస్

## ఫిబ్రవరి 26, 27.. ఏ రోజున బ్యాంకులు మూసి ఉంటాయి?




సంవత్సరంలో రెండవ నెల పూర్తి కావస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి నెలకు బ్యాంకు సెలవుల జాబితాను విడుదల చేయగా, ఈనెల 26న శివరాత్రి ఉంది. అయితే శివరాత్రి రోజు బ్యాంకులు మూసి ఉంటాయా? కొందరు శివరాత్రి పండగ 27న అని కూడా చెబుతున్నారు. మరి ఏ రోజు పండగ అవుతుంది? ఆ రోజు బ్యాంకులు మూసి ఉంటాయా ?అనే ప్రశ్న తలెత్తుతోంది.

జర్వ్ బ్యాంక్ ప్రకారం.. దేశం మొత్తం 14 రోజుల పాటు బ్యాంకులకు సెలవులు వచ్చాయి. క్యాలెండర్ ప్రకారం.. మహాశివరాత్రి ఫిబ్రవరి 26న రానుంది. దీంతో ఆ రోజు పలు రాష్ట్రాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. మహాశివరాత్రి సందర్భంగా అహ్మదాబాద్, ఐజ్వాల్, బేలాపూర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, డెహ్రాడూన్, ఏపీ, తెలంగాణ జైపూర్, జమ్ము, కాన్పూర్, కొచ్చి, లక్నో, ముంబై, నాగ్‌పూర్, రాయ్‌పూర్, రాంచీ, తిరువనంతపురం, రాంచీ, షిమ్లాలలో బ్యాంకులు పనిచేయవు.

### సెలవుల సమయంలో బ్యాంకింగ్ సేవలు

బ్యాంక్‌లు హాలిడేస్ తీసుకున్నప్పటికీ, ఇప్పుడున్న టెక్నాలజీ కారణంగా చాలా బ్యాంకింగ్ సేవలకు ఎలాంటి అంతరాయం ఉండదు. UPI, IMPS , నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ ఛానెల్‌ల ద్వారా ప్రజలు 24 గంటలూ ఆర్థిక కార్యకలాపాలు కొనసాగించవచ్చు. ల ద్వారా డబ్బు విత్‌డ్రా చేసుకోవచ్చు. ఇవి 24 గంటలూ పని చేస్తాయి.

## బంగారం, వెండి ధరలు ఎంతంటే..

గతం కొంత కాలంగా క్రమేపీ పెరుగుతున్న బంగారం ధరలు నిన్న కూడా స్వల్పంగా పెరిగాయి. (21-02-2025) ఉదయం 6.30కు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర (20-02-2025) రేట్లతో పోలిస్తే రూ.10 మేర పెరిగి రూ.88,200కు చేరుకుంది. ఇక 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర కూడా ఇదే స్థాయిలో పెరిగి రూ.80,860 వద్ద తచ్చాడుతోంది.

ఈ ఏడాది ప్రారంభం నుంచి బంగారం ధరలు క్రమక్రమంగా పెరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారంవైపు మొగ్గు చూపడంతో ధరలకు రెక్కలొచ్చాయి. గతంలోలా భారీ స్థాయిలో మార్పులు లేకపోయినా



క్రమంగా రేట్లు పెరుగుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇక వెండి ధరలో మాత్రం నిన్నటితో పోలిస్తే తగ్గుదల కనిపించింది. నిన్న కేజీ వెండి ధర రూ.1,00,500 కాగా అది రూ.100 తగ్గి రూ. 1,00,500కు చేరుకుంది. గత కొన్ని రోజులుగా స్థిరంగా ఉన్న వెండి ధరలు నిన్న స్వల్పంగా తగ్గడం గమనార్హం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (22, 24 క్యారెట్లు) ఇవీ

చెన్నై: రూ.80710, రూ.88050

ముంబై: రూ.80710, రూ.88050

ఢిల్లీ: రూ. 80860, రూ.88200

కోల్‌కతా: రూ. 80710, రూ.88050

హైదరాబాద్: రూ. 80710, రూ. 88050

## 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా భారత్

వచ్చే 22 ఏళ్లలో (2047 నాటికి) భారత్ అధిక ఆదాయం కలిగిన దేశంగా అవతరించనుందని, జీడీపీ 23-35 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోనుందని బెయిన్ అండ్ కో, నాస్కామ్ సంయుక్తంగా గురువారం విడుదల చేసిన నివేదిక అంచనా వేసింది. భారత సేవల రంగమే వృద్ధికి ప్రధాన చోదకం కానుందని నివేదికలో పేర్కొంది. మరిన్ని ముఖ్యాంశాలు.. 2047 నాటికి భారత జీడీపీలో సేవల రంగం వాటా 60 శాతానికి పెరగనుంది. మాన్యుఫాక్చరింగ్ రంగం 32 శాతం వాటా కలిగి ఉండనుంది. ఈ రెండూ ఆర్థిక వృద్ధిలో కీలక పాత్ర పోషించనున్నాయి. ముున్ముందు దశాబ్దాల్లో దాదాపు 20 కోట్ల ఉద్యోగాల కల్పన జరగవచ్చు. అధికాదాయం పంచే ఆధునిక ఉద్యోగాల కల్పన ద్వారా ఆర్థికంగా బలపడే వినూత్న అవకాశం భారత్ కలిగి ఉంది. రంగాల వారీగా సాంకేతిక పురోగతి ప్రణాళికలు ఈ పరివర్తనంలో కీలక పాత్ర పోషించగలవు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత చిప్ డిజైన్, మాన్యుఫ్యాక్చరింగ్‌లో పూర్తి స్థాయి



యాంత్రీకరణ, విడిభాగాల తయారీ, డిజైన్‌తో తిరోగమన అనుసంధానం ద్వారా ధరలో పోటీ సామర్థ్యం, ఆవిష్కరణల సామర్థ్యాన్ని పెంచనుంది. దాంతో ఆ రంగ ఎగుమతి వాటా 24 శాతం నుంచి 2047 నాటికి 45-50శాతానికి పెంచుకునే వీలుంటుంది. అలాగే, జీడీపీలో ఈ రంగం వాటా 3 శాతం నుంచి 8-10 శాతానికి చేరుకోవచ్చు. 2023 నాటికి దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం విద్యుత్‌లో పునరుత్పాదక ఇంధన రంగం వాటా 24 శాతంగా ఉండగా.. 2047 నాటికి 70 శాతానికి చేరుకోవచ్చు. ఐసీఈ మార్కెట్లో వాటా పెంచుకోవడంతో పాటు ఈవీలకు మారడం ద్వారా వాహన విడిభాగాల ఎగుమతుల రంగం 2047 నాటికి 20,000-25,000 కోట్ల స్థాయికి చేరుకోవచ్చు. ఎలక్ట్రానిక్స్, ఎనర్జీ, రసాయనాలు, ఆటోమోటివ్, సర్వీసెస్ రంగాలు వ్యూహాత్మక వృద్ధి చోదకాలుగా పనిచేయనున్నాయి. పెరుగుతున్న ఆదాయాలు, నిపుణులతో పాటు మెరుగవుతున్న మౌలిక వసతులు ఆర్థిక వృద్ధికి దోహదపడనున్నాయి.

భారత ఆర్థిక వ్యవస్థకు కొన్ని సవాళ్లున్నాయి. 2030 నాటికి నిపుణుల కొరత 5 కోట్లకు పెరగవచ్చని అంచనా. ఈ నేపథ్యంలో సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మేథమెటిక్స్ (ఎసటీఈఎం) విద్యను మరింత మెరుగుపరచడంతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది

## ఐపీఎల్ లో ఆడాలని ఉంది

### ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం

గాయం నుంచి త్వరగా కోలుకొని 2025 ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్?) కల్లా అందుబాటులోకి రావాలని ఉందంటూ ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ ఆశాభావం వ్యక్తం చేశాడు. చీలమండ గాయం కారణంగా 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన కమిన్స్ ప్రస్తుతం నెమ్మదిగా కోలుకుంటున్నాడు. దీంతో తన టైమ్?ను ఇప్పుడు ఈ సమయాన్ని రికవరీ కోసం అలాగే ఫ్యామిలీతో గడిపేందుకు ఉపయోగించుకున్నట్లు పేర్కొన్నాడు. ఈ బ్రేక్‌ని రాబోతున్న కీలక టోర్నీలు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్, ఐపీఎల్‌కి ముందు పూర్తిగా కోలుకునేందుకు లభించిన అవకాశంగా భావిస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బలు తగిలాయి. కమిన్స్ సహా ఫాస్ట్ బౌలర్ హేజిల్‌వుడ్, ఆల్-రౌండర్లు మార్కస్ స్టాయినస్, మిచెల్ మార్ష్ వంటి కీలక ఆటగాళ్లను కోల్పోయింది. కమిన్స్ స్థానంలో వైస్ కెప్టెన్ స్టీవెన్ స్మిత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.ఇటీవల పాట్ కమిన్స్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'ఇది నాకు ఓ



అద్భుతమైన నెల. ట్రైనింగ్ లేదా రాబోయే పర్యటన గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎలాంటి ఆలోచనలు లేకుండా పూర్తిగా ఫ్యామిలీతో సమయం గడపడం నిజంగా ప్రత్యేకమైంది. వచ్చే వారం నుంచి బౌలింగ్ చేయడం ప్రారంభించాలి. క్రమంగా కోలుకుని ఐపీఎల్‌కి సిద్ధంగా ఉండాలి.' అని చెప్పాడు. మొదట ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన ఆస్ట్రేలియా టీమ్‌లో కమిన్స్ ఉన్నాడు. తర్వాత అతడి ఫిట్‌నెస్‌పై సందేహాలు తీరకపోవడంతో పక్కన పెట్టారు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీ తర్వాత అతడు గాయపడ్డాడు. అతడి కెప్టెన్సీలో 2025 జనవరిలో ఆస్ట్రేలియా భారత్‌పై 3-1 తేడాతో టెస్ట్ సిరీస్ గెలిచింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 22న లాహోర్‌లో ఆడుతుంది. గ్రూప్ బీలోని మరో జట్టు ఇంగ్లండ్‌తో తలపడుతుంది. ఈ తరుణంలో కమిన్స్ ఇంకా రికవరీలోనే ఉన్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రానుండటంతో కమిన్స్ రికవరీకి క్రికెట్ ఆస్ట్రేలియా తగినంత సమయం ఇవ్వాలని భావించింది.

## గంగూలీకి త్రుటిలో తప్పిన ప్రమాదం

### దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారు ప్రమాదం

టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్, బీసీసీఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీకి త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. గురువారం రాత్రి ఆయన బుర్ద్వాన్ వెళ్తుండగా, దుర్గాపూర్ ఎక్స్‌ప్రెస్ వేపై ఆయన కారు ప్రమాదానికి గురైంది. అయితే ఈ ప్రమాదంలో గంగూలీకి ఎలాంటి గాయాలు కాలేదు. ఆయన సురక్షితంగా బయటపడ్డారు. అయితే ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఓ ఈవెంట్?కు హాజరయ్యేందుకు గంగూలీ బుర్ద్వాన్? వెళ్తున్నారు. హైవేపై ఆయన ప్రయాణిస్తున్న ఈ క్రమంలో ఓ ట్రక్కు అడ్డు రావడం వల్ల ఆయన సడెన్ బ్రేకులు వేయాల్సి వచ్చింది. దీంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ క్రమంలోనే వెనుక నుంచి వస్తున్న వాహనాలు



ఒకదానికొకటి ఢీ కొడుతూ గంగూలీ కారును బలంగా తాకాయి. అదృష్టవశాత్తూ కారులో ఉన్న వారెవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. కానీ, కారు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదం జరిగిన సమయంలో వర్షం కురిసినట్లు తెలిసింది.

# స్పోర్ట్స్

## హార్దిక్‌ను ట్రోల్ చేస్తున్న నెటిజన్లు



ఛాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో శుభ్‌మాన్ గిల్ 101 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. బంగ్లాదేశ్‌పై గిల్ చేసిన ఈ సెంచరీలో 2 సిక్సర్లు, 9 ఫోర్లు బాదాడు. ఈ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో గిల్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ వరించింది. గిల్ చేసిన ఈ సెంచరీలో కేఎల్ రాహుల్ పాత్ర చాలా ఎక్కువ ఉందని సోషల్ మీడియాలో అభిమానులు కితాబు ఇస్తున్నారు.

గిల్ తన సెంచరీ పూర్తి చేయడానికి తన అర్ధ సెంచరీని రాహుల్ త్యాగం చేశాడు. ఒక వేళ రాహుల్ ఔటై ఉంటే హార్దిక్ పాండ్యా వచ్చే వాడని అతను పెద్ద షాట్లు ఆడేవాడని ట్రోల్ చేస్తున్నారు. హార్దిక్ వచ్చి ఉంటే మాత్రం గిల్ సెంచరీ గురించి మర్చిపోవాల్సిందనంటూ సెటైర్లు వేస్తున్నారు. 229 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు రోహిత్ శర్మ, గిల్ అద్భుతమైన ఆరంభాన్ని అందించారు. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 69 పరుగులు జోడించారు. ఈ జోడీ జోరు మీద ఉన్న టైంలో రోహిత్ వికెట్ పడింది. ఆ తర్వాత మ్యాచ్ కాస్త నెమ్మదించింది. ఇలా 144 పరుగుల వద్ద నాల్గు వికెట్లను కోల్పోయింది టీమిండియా. ఒకవైపు వికెట్లు పడుతుంటే గిల్ మాత్రం ఏకాగ్రతతో ఆడుతూ వచ్చాడు. తర్వాత అతనికి కెఎల్ రాహుల్ మంచి మద్దతు ఇచ్చాడు. దీంతో ఇద్దరూ కలిసి జట్టును విజయపథంలోకి తీసుకెళ్లారు. రాహుల్ 47 బంతుల్లో 41 పరుగులు చేశాడు. కెఎల్ రాహుల్ తన అర్ధ సెంచరీ గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. శుభ్‌మాన్ గిల్ సెంచరీ పూర్తి చేసేలా సహకారం అందించాడు ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అభిమానులు రాసుకొస్తున్నారు. రాహుల్ ఔట్ అయ్యి, హార్దిక్ పాండ్యా మైదానంలోకి వచ్చి ఉంటే దూకుడుగా ఆడేవాడని గుర్తు చేస్తున్నారు. ఈ దూకుడుతో గిల్ సెంచరీ కోల్పోవాల్సి వచ్చేదని అంటున్నారు. “2023 ప్రపంచ కప్‌లో కూడా విరాట్ కోహ్లీ సెంచరీకి రాహుల్ సహకరించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు అభిమానులు. అప్పుడు కూడా తన అర్ధ సెంచరీ గురించి కెఎల్ రాహుల్ పట్టించుకోలేదు ఇప్పుడు కూడా అదే చేశాడని అంటున్నారు.